95)సాళంగనాట/అఠాణ

ప॥ అదె వచ్చె నిదె వచ్చె నచ్యుతుసేనాపతి। పదిదిక్కులకు నిట్టె పారరో యసురలు॥

చ॥ గరుడధ్వజం బిదె ఘనశంఖరవ మదె। సరుసనే విష్ణుదేవుచక్ర మదె।
మురవైరిపంపు లవె ముందరిసేన లవె। పరచి గగ్గుల కాడై పారరో దానవుల॥

చ॥ తెల్లవి గొడుగు లవె దేవదుందుభులు నవె। యెల్లదేవతలరథా లింతటా నవె।
కెల్లురేగీ నిక్కి హరికీర్తి భుజములవె। పల్లపుపాతాళాన బడరో దనుజులు॥

చ॥ వెండిపైడిగుదె లవె వెంజామరము లవె। మెండగుకైవారాలు మించిన వవె।
దండి శ్రీవేంకటపై దాడిముట్టె నదె యిదె। బడుబండై జజ్జరించి పారరోదైతేయులు॥